

# మెలిక

రావుబహద్దూర్ ఆదెళ్ళ రంగనాయకులు నాయుడు
ఆదెళ్ళ శ్రీరామమూర్తి నాయుడు మెమోరియల్ చారిటబుల్
ట్రస్ట్ మరియు ప్రియదత్త వారపత్రిక నిర్వహించిన
కథల పోటీలో మూడవ బహుమతి రూ. 516/- లు
పొందిన కథ

**వి. వాణీ మోహన్**






**"నా క్లాస్‌మేట్ డాక్టర్ రావ్‌తో నా వివాహం నిశ్చయమైంది. మన స్నేహితులందరూ వస్తారు. నువ్వు తప్పక రావాలి. రెండు రోజులు అందరం కలిసి వుండి మంచి ప్రణాళికలు ఆలోచిద్దాం.**

**హైస్కూలు వదిలి వెళ్ళిపోయేముందు చేసుకున్న ప్రమాణాలు మరిచిపోయావా అవధాన్" అంది శారద. అందరిలోకీ చురుకైన శారద డాక్టరయింది. ఆమె వివాహంలో స్నేహితులందరినీ కలవొచ్చు అన్న ఉత్సాహం అవధానిని నిలువనీయలేదు.**

పదేళ్ళు! కాలం పరుగులో నూనూగు మీసాల చిన్నవాళ్ళు పెద్దవాళ్ళయి నవయవ్వనులైన తరుణంలో ఎవరి భావాలు అభిరుచులు ఎలా మారాయో, ఎంత ఉత్తరాలు రాసుకున్నా అన్ని వివరాలు తెలియవు కదా! అబ్దుల్ దుబాయ్ నుంచి వస్తాడంది శారద. రిచర్డ్ సూర్య, కోవారాజు మమ్మల్ని ఆరాధించేవారు అనుకుంటే చిరునవ్వు వచ్చింది అవధానికి. రోడ్డు మీద క్రికెట్ ఆడినట్లే గోలీలు ఆడుకోవడం, గాలిపటాలు ఎగురవేయడం క్రిస్మస్‌నాడు రిచర్డ్ సూర్యతో చర్చికి వెళ్ళి వారింట్లో చేసిన కేకులు తినడం రంజాన్ పండుగనాడు చంద్రుని కోసం మెడలు సాచి ఆకాశం వైపు చూస్తూ అబ్దుల్ తెచ్చిన ఖీర్ తినడం అన్నీ గుర్తుకు వచ్చాయి అవధానికి. వీళ్ళందరికీ సుమతీ శతకం, భాగవతంలో పద్యాలు గుర్తున్నాయో లేదో అడగాలి. దేశభక్తి గేయాలు కూడా అందరూ కలిసి పాడాలి. ఇటువంటి అవకాశం కల్పించి అందర్నీ ఓ చోటుకి చేర్చి మంచి పనులకి శ్రీకారం చుట్టాలనుకొన్న శారదని, ఆమె భర్తని మనస్సులో అభినందించుతూ పెళ్ళిపందిరి చేరుకున్నాడు అవధాని.





## విడిపోయిన సోనూనిగమ్ దంపతులు

ప్రముఖ గాయకుడు, నటుడు సోనూనిగమ్ తన భార్య మాధురితో విడాకులు తీసుకున్నాడు. "మా ఇద్దరి మధ్యా తీరని పొరపొచ్చాలు వచ్చాయి. కలిసి ఉండడం ఇక మా వల్ల కాదని ఇద్దరం అర్థం చేసుకున్నాము. అందుకే విడిపోయాము" అని సోనూనిగమ్ చెప్పాడు. భార్య నుంచి విడిపోయిన వెంటనే ఇంగ్లీష్ ఆల్బమ్‌లు నిర్మించే కొన్ని సంస్థలు సోనూనిగమ్ నుంచి ఒప్పందాన్ని వెనక్కి తీసుకున్నాయి.

పెళ్ళి విందు జరుగుతూండగానే కలకలం బయలుదేరింది. గుంపులుగా చేరి అందరూ మాట్లాడుకోసాగారు. ఊరంతా అల్లర్లు చెలరేగుతున్నాయని, కర్ఫ్యూ విధించారని కొందరు, యింకా లేదని కొందరు అనుకుంటూ ఎక్కడి పళ్ళాలు అక్కడ వదిలి దూరం నుంచే చేతులు ఊపి వీడ్కోలు చెపుతూ వెళ్ళిపోయారు అతిథులు. పెళ్ళివారంతా కూడా యింటి లోపలి గదుల్లోకి వెళ్ళిపోతూ లైట్లు ఆర్పేయమని త్వరగా భోజన కార్యక్రమం ముగించమని వేడుకుంటూ, క్షమించమని నమస్కరిస్తూ హడావుడి పడ్డారు. అవధాని నిలదొక్కుకుని శారదని, ఆమె భర్తని యింటిలోనికి పంపి తను ఎటూ వెళ్ళే వీలు కనపడక డాబా పైకి ఎక్కి నిశ్శబ్దంగా కూర్చుండిపోయాడు.

తెల్లవారుతుండగా కాస్త దూరంలో నిద్రిస్తున్న రిచర్డ్ సూర్యని చూసి సంతోషంతో తట్టి లేపాడు అవధాని. ఉలిక్కిపడి 'జీసస్" అంటూ జేబులోని చిన్న బైబిలు తీసి కళ్ళకద్దుకుని పెద్ద నిట్టూర్పు విడిచాడు. "ఏమై ఉంటుందిరా" అన్నాడు అవధాని. "పక్క సందులోని మసీదులోకి ఎవరో రౌడీలు రాళ్ళు వేశారుట. ఏముంది? అమ్మ ఆలీ బూతులు ముందు, తర్వాత కలియబడటం, చొక్కాలు చింపుకోవడం, కత్తులు తీయడం, వీలయితే నరుక్కోవడం. ఇది మామూలే. ఎన్నటికీ బాగుపడదురా మనదేశం. ఈ పగ, ద్వేషం చల్లారదు. అందుకే ఏసుప్రభువు చల్లని నీడలో సేద తీరమంటాము. ఇక్కడ మతద్వేషం లేదు."

చటుక్కున అవధాని కల్పించుకుని "మతద్వేషం మనిషి సృష్టించుకున్నది. ఏ మతమూ మరో మతాన్ని ద్వేషించమని చెప్పదు" అన్నాడు. అవధానిని రిచర్డ్ సూర్య నిదానించి చూశాడు. "నేను తిరిగే ప్రదేశాలకి నువ్వు, నీ శివుడు, శ్రీనివాసుడు వస్తారురా? రైలు బ్రిడ్జి కింద తలదాచుకునే బీదల మధ్యకి నేను వెళ్తాను. వాళ్ళ సమస్యలు తీర్చే ప్రయత్నం చేస్తాను. రోగుల్ని అనాథల్ని ఆదుకుంటాను. చర్చికి తీసుకువెళతాను. అందరితో సమంగా గౌరవిస్తాను. నేను పాస్టర్ కోర్సు చేశాను తెలుసా? ఓసారి మా చర్చికి రా" అన్నాడు సూర్య.

అవధాని అవాక్కయిపోయాడు. ఈ సూర్య తనకి తెలియదు. "ధైర్యం వుంటే నన్ను నీ దేవాలయానికి తీసుకు వెళ్ళు. అబ్దుల్‌ని రమ్మను. మీరు పిరికివాళ్ళు. చాలా ఉన్నతమైన జన్మ ఎత్తిన పుణ్యాత్ములని గర్వం. వెళ్ళు. నీ కోతి దేముణ్ణి వేడుకుని బుద్ధిబలం, భుజబలం పెంచుకో" అని చరచరా మేడ దిగి వెళ్ళిపోయాడు. ఆకాశం వైపు చూపు నిలిపి అవధాని అచేతనంగా పడి ఉన్నాడు. ఎర్రటి ఎండ చుర్రుమని ముఖం మీద పడగా తెలివి తెచ్చుకుని "భగవంతుడు సర్వాంతర్యామి. అన్ని రూపాలు ఆ ఒక్కడివే! ఈ జ్ఞానం లేని మూర్ఖుల్ని క్షమించు" అని సూర్యునికి నమస్కరించి వెలుగులోకి ధైర్యంగా వెళ్ళిపోయాడు అవధాని. రిచర్డ్ సూర్య యిచ్చిన షాక్ నుంచి అవధాని చప్పున తేరుకోలేకపోయాడు.

తండ్రి వెంట తిరుగుతూ అక్షరాభ్యాసాలు, అన్నప్రాశనలు చేయించడంలో తర్ఫీదు పొందాడు. బి.ఇడి. చేసి అదే వూళ్ళో అదే స్కూల్లో హెడ్‌మాస్టరుగా కాలం గడుపుతున్న అవధానికి వీధి చివరనున్న షిర్డిసాయి గుడిలో రోజూ భజన, హారతి కార్యక్రమం నడపడం, ప్రసాదం పంచడం ఒక ముఖ్యమైన దినచర్య. రెండు రోజుల తర్వాత గుడిలో ప్రసాదం పంచుతున్న అవధాని, దూరంగా చేతులు కట్టుకుని అందరినీ పరిశీలనగా చూస్తున్న వ్యక్తిని గమనించాడు. నీలం రంగు షెర్వానీ, తెల్లని పైజమా ధరించి, ఎర్రగా, ఎత్తుగా సన్నని మీసకట్టుతో ఎంతో అందంగా, ఠీవిగా నిలబడిన వ్యక్తిని ఎక్కడో చూసినట్లుగా అనిపించి, దగ్గరగా వచ్చి ప్రసాదం యివ్వబోయాడు. అతను చిన్న నవ్వు నవ్వి "పోల్చలే అబ్దుల్" అన్నాడు. "అరె, బద్మాష్ తమాషా చేస్తున్నావురా" అంటూ సంతోషంతో కౌగలించుకొని బరబరా బాబా విగ్రహం దగ్గరకి ఈడ్చుకుపోయి యింత విభూది నుదుట పెట్టి, రెండు పండు ముక్కలు నోట్లో కూరబోయాడు. అబ్దుల్ వారించి "పని ముగించుకురా" అని బైటకు వెళ్ళిపోయాడు. అవధాని ఉద్వేగంతో ఉక్కిరిబిక్కిరై వూగిపోయాడు. నిముషాల్లో అబ్దుల్‌ని చేరి సంతోషంగా అతని చేతులు ఊపుతూ "శారద పెళ్ళిలో అందరం నీ రాక కోసం, నీ దుబాయ్ కబుర్ల కోసం ఎంత ఎదురు చూశామో తెలుసా? అందరం పూర్తిగా కబుర్లు చెప్పుకోకుండానే నువ్వు ఇంకా పందిరిలోకి రాకుండానే రసాభాస అయిందిరా" అంటూ ఆ రాత్రి గొడవ వివరిస్తూ యింటికి తీసుకువచ్చాడు.

"నువ్వు చిన్నప్పుడు చూసిన మా నాన్నగారి యిల్లే" అన్నాడు ముందు క్రాపు వెనుక పిలక పెట్టుకుని, కళ్ళజోడు పంచె, చొక్కాలతో నిర్లిప్తంగా అతని తండ్రిలాగే జీవిస్తున్న హెడ్ మాస్టర్ అవధాన్ని, అతని సంసారాన్ని చూశాడు అబ్దుల్. స్నేహితులిద్దరికీ పెరట్లో నూతి గట్టు దగ్గర, తులసి కోటకి కాస్త ఎడంగా మంచం వేసి, ఎదురుగా రెండు చిన్న బల్లల మీద విస్తళ్ళలో భోజనం వడ్డించింది అవధాని భార్య కమల. ఆలుగడ్డ కూర, పప్పుచారు, మజ్జిగలతో సీదాసాదా భోజనం వడ్డించిన కమల పూరీలు, మిఠాయిలు చేయలేనందుకు


సిగ్గుపడుతూ మన్నించమంది. "సై భాబీ, పప్పుచారు నాకు పసంద్" అన్నాడు. అతను మాట్లాడుతున్నప్పుడు, చేతులు మెడ కదుపుతున్నప్పుడు అతని మెడలో తళుక్కుమని మెరిసే మెలికల గొలుసు కమలని చాలా ఆకర్షించింది. భర్తతో చెప్పి ఈసారి అటువంటి గొలుసు తెప్పించుకోవాలని కలలు కంటూ కలత నిదురపోయింది.

అబ్దుల్ రాత్రంతా తన వ్యాపార అనుభవాలు వివరించి అవధానిని దుబాయ్ వీధుల్లో విహరింపచేశాడు. అతని తండ్రిలాగ మార్కెట్టులో పువ్వులు అమ్మడం, అత్తర్లు అమ్మడం నచ్చక సాహసవంతమైన ప్రమాదంతో కూడుకున్న వ్యాపారం ఎన్నుకున్నాడని విని అవధాని అచ్చెరువొందాడు. ఉత్సాహం, ఉద్రేకం లేకుండా చలనం లేని దేవాలయ తటాకం లాంటి జీవితం గడుపుతున్న అవధానికి అబ్దుల్ మీద గౌరవం, ప్రేమ పొంగిపోయింది. అబ్దుల్ ఉండే వారం పది రోజులు తమ యింటిలోనే వెనక గదిలో నివసించే ఏర్పాటు చేస్తానని చెప్పాడు. ఏదో ట్రైనింగ్ అంటూ నేపాల్ వెళ్ళడం ఏమిటి, అటునుంచి దొంగ పాస్‌పోర్టుతో పాకిస్థాన్ వెళ్ళడం ఏమిటి వెర్రి కాకపోతే. ఏమిటో ఎలక్ట్రిక్ సర్క్యూట్‌లు చేయడం నేర్చుకున్నానంటాడు. రిమోట్ కంట్రోలుట, దీపావళిలో కాల్చే బాణాసంచా అంతా వీళ్ళ కంపెనీ ఢిల్లీ, బొంబాయి పంపుతారుట. లక్ష్మి బాంబుల కంటె పెద్ద బాంబులు చేస్తారట." ఇంత ప్రమాదకరమైన పని మాన్పించాలి. 'సాయినాధుని' మీదకి దృష్టి మళ్లింపచేయాలి. సద్గురు చరిత్ర చదివించాలి. బాబా ముసల్మానేకదా, వీడికి సద్బుద్ధి కలిగిస్తాడు" అనుకుంటూ పరిపరివిధాలా ఆలోచించాడు. మనసులోని మాట గ్రహించిన యిల్లాలు కమల "పక్క దులిపి. గది శుభ్రం చేయిస్తాను, ఓ పది రోజులే కదా పెరటి గుమ్మంలోంచే వెళ్ళాలి, రావాలి" అని చెప్పండి అంది కమల. చిన్న సూట్‌కేస్‌తో వచ్చిన అబ్దుల్ రోజూ నమాజ్ చేసేవాడు. నియమం తప్పని అతని ప్రార్థనలు, నిష్ఠ, మౌనం, అవధాని జీవిత విధానాన్ని ఏమీ ఆటంకపరచలేదు.

ఉదయం కమల యిచ్చిన టీ తాగి కుశలం అడిగి వెళ్ళిపోయే అబ్దుల్ పని ఏమిటో అవధానిని పట్టించుకోలేదు. "ఈ అబ్దుల్ దుబాయ్‌లో బాగా సంపాదిస్తున్నాడు. మనకి ఏమన్నా సాయం చేయగలడేమో అడగండి. ఒక గొలుసయినా ఫర్లేదు. నెమ్మదిగా డబ్బు యిచ్చేద్దాం" అంది కమల. అవధాని బాగా ఆలోచించి మంచి రోజు నాడు వారం, వర్జ్యం, చూసుకుని సాయి గుడి ఆవరణలో విశాల ఆకాశం కింద, చల్లని చెట్టు నీడలో కూర్చుని మనసులోని కోరిక బైటపెట్టాడు. అబ్దుల్ విన్నాడు. "నీకేదయినా డబ్బు అవసరం అనుకున్నాను, నీ సాయిబాబాకా, భేష్" అని నవ్వాడు. అవధాని ఉడుక్కున్నాడు. "అబ్దుల్ బాబా ముసల్మానే తెలుసా? ఈ గురుచరిత్ర చదువు. సాధుపుంగవుడు, కారణజన్ముడు, మతభేదాలు పాటించని నిజమైన యోగి. ఈయన్ని సేవించి తద్వారా నేను మతసామరస్యానికి కొంతయినా దోహదం చేస్తున్నానని సంతోషపడతాను. నీ, నా, స్నేహం గుర్తుగా పెళ్ళలు ఊడిపడుతున్న గోడల్ని, పగిలిపోయిన ఈ గచ్చుని బాగుచేయించు. నాకు ఏమీ వొద్దు" అన్నాడు అవధాని.

"నా డబ్బు పవిత్రమైనది కాకపోవచ్చు. ఎన్నో రకాల వ్యాపారాలు చేస్తాను. ముఖ్యంగా కొన్ని విలువైన, అపాయకరమైన వస్తువులు ఒకచోటు నుంచి మరో చోటుకి తరలించడం వంటివి. అపాయమే. నాకు మంచి కమిషన్ వస్తుంది. నీకు సమ్మతమైతే సరే" అని అవధాని చెయ్యి నొక్కి అబ్దుల్ వెళ్ళిపోయాడు. వొళ్ళు జలదరించిన అవధాని "సాయీ! నీదే భారం" అని నమస్కరించాడు. కోవారాజు వాళ్ళ స్వంత వ్యాపారంతో కోవా బిళ్ళలు, పూతరేకులు చేయిస్తూ, తమలపాకుల తోటలు, భూములు వ్యాపారం సాగించే తండ్రి, అన్నలతో తిరుగుతూ స్నేహితుల జాబితాను పెంచుకుని పెద్దవాడైపోయాడు. ఎవరు పదవిలో ఉంటే వారి పార్టీలో చేరి పబ్బం గడుపుకుని ఆ పార్టీకి చందాలిస్తాడు. వాడిని ఏం సాయం అడగగలను అనుకుని నిట్టూర్చాడు అవధాని.

ఒక వారం గడిచాక అబ్దుల్‌ని వెతుక్కుంటూ 4 సం॥ పాపని తీసుకుని అబ్దుల్ కూతురని, ఆ పాపని పెంచే బహెన్‌గా పరిచయం చేసుకుని అవధాని యింటికి వచ్చింది మెహర్. కంట నీరు పెట్టి తన దగ్గర ఉండి కూతుర్ని పెంచుకోమని సికింద్రాబాదు లోని



## ఒక నిరవధిక క్షణం

**మబ్బు తునకల ఆకాశం**
**నీటిరంగు బొమ్మలా**
**సౌందర్య సాగరమై**
**పరచుకొంటుంది**
**చిన్నారి జలపాత మొకటి**
**శిలలపై జింకపిల్లలా గెంతుతూ**
**మురిపిస్తుంది**
**కలకూ కళ్ళకూ మధ్య**
**హరివిల్లు ఆనందం కురిపిస్తుంది**
**చిగురాకు పొత్తిళ్ళలో**
**చిన్నారినై కేరింతలు కొడతాను**
**తెలిమబ్బు తెప్పమీద**
**ఏడేడు లోకాల కవతలి కెక్కడికో**
**తేలిపోతాను**
**చిట్టి సూర్యుడి ముద్దు చేతుల స్పర్శ**
**ఎంత నవనీతమో**
**మంచులా గడ్డకట్టిన పరిసరాలన్నీ**
**ప్రవహిస్తాయి రసధునిలా!**
**'తిస్తా'నదీ తరంగాల మీదుగా**
**మృదుల సమీరం**
**అదృశ్య దేవత లెవరో వింజామరలు**
**వీస్తున్నట్టు!**
**చుట్టూ గుబాళించే బృందావనిలో**
**పువ్వు నవుతాను**
**పాట నవుతాను**
**అరె, నాలో ఓ బృందావనం!**
**సుమమో జలదమో గగనమో**
**ఆప్యాయంగా ఆలింగనం చేసుకొన్న**
**క్షణం**
**నిరవధికం కదా!**
**(1990 లో గ్యాంగ్‌టక్**
**సందర్శించినప్పుడు)**

**- వి. వెంకటేశ్వర్**

## కేంద్ర సాంఘిక సంక్షేమశాఖ న్యూఢిల్లీవారి ఆర్థిక సహాయంతో కస్తూర్బా గాంధి జాతీయ స్మారకసంస్థ, సీతానగరంలో నడుపబడుతున్న తాత్కాలిక వసతిగృహం (షార్ట్ స్టే హోమ్)లో ప్రవేశమునకు అర్హతలు

**తూ**ర్పుగోదావరి జిల్లా సీతానగరంలోని కస్తూర్బా గాంధీ జాతీయ స్మారక సంస్థలో కేంద్ర సాంఘిక సంక్షేమశాఖ, న్యూఢిల్లీవారి ఆర్థిక సహాయంతో నడుపబడుతున్న షార్ట్ స్టే హోమ్‌ను 1994 వ సంవత్సరం జూన్ నెలలో స్థాపించారు.

ఈ సంస్థయొక్క ముఖ్య ఉద్దేశ్యం సంఘంలోని దురదృష్టవంతులైన వరకట్న బాధితులు, భర్త వలన మానసికంగా హింసించబడినవారు, వివాహముకాని తల్లులు, కుటుంబ సభ్యులచే నిరాధారణకు గురైనవారు, భర్త చనిపోయినవారు మొదలైన స్త్రీలు 15 నుంచి 35 సం॥ లోపు వారికి (మంజూరు కాబడిన సంఖ్య 30 మందికి) స్వయం కృషితో ఆర్థిక స్వావలంబన సాధించుకుని ఆత్మవిశ్వాసంతో వారి కాళ్ళమీద వారు జీవించునట్లు చేయుట మరియు సమాజమునందు ఆదర్శవంతమైన వ్యక్తిగత జీవమును గడుపుటకు వివిధ వృత్తులలో శిక్షణ కార్యక్రమాలను నిర్వహించి వారి యొక్క అభిరుచులు, ఆత్మ విశ్వాసం, పని నైపుణ్యాన్ని బట్టి వారికి శిక్షణా విభాగాలలో తర్ఫీదునిచ్చి వారికి పునరావాసం కల్పించబడును.

## ఈ ఆశ్రమంలో ఈ క్రింది శిక్షణలు ఇవ్వబడును

1. టైలరింగ్ మరియు చేతి ఎంబ్రాయిడరీ మరియు మిషన్ ఎంబ్రాయిడరీ
2. బొమ్మలు తయారుచేయుట
3. పెయింటింగ్, జరీవర్కు అల్లికలు
4. నార వస్తువుల తయారీ
5. సైకిల్, గ్యాస్ స్టౌ రిపేరు
6. నర్సరీ
7. అగరబత్తి తయారుచేయుట
8. మసాలా పొడర్లు తయారుచేయుట
9. ఫినాయిల్, సర్ఫ్, జండుబామ్, ఓడోమాస్ తయారీ
10. పేపరు కవర్లు మొదలైనవి

ఈ హోమ్‌లో చేరినవారు 3 రోజుల నుండి 3 సంవత్సరాల వరకు వారి వారి పరిస్థితులను బట్టి ఈ హోమ్‌లో వుండుటకు అవకాశముగలదు. ఆ సమయంలో వారు శిక్షణా విభాగాలలో తర్ఫీదు పొందుటకు ఎటువంటి విద్యార్హత అవసరం లేదు. ఈ సంస్థలో చేరి శిక్షణ పొందువారికి ఉచిత వైద్య, భోజన వసతి సదుపాయాలతో పాటు ఉచిత శిక్షణ పొందు అవకాశం కలదు. వారికి పుట్టిన పిల్లలు ఉన్నచో 0- నుండి 7 సం॥ల లోపు పిల్లలు కూడా తల్లులతో ఉంచబడుటకు (గమనిక : 7 గురు పిల్లలను మాత్రమే) అనుమతించబడును.

**ఆఫీసు పనిచేయు వేళలు :**
**ఉదయం 8 గం॥ల నుండి 11.30 వరకు**
**మ॥ 2 గం॥ల నుండి సా॥ 5 గం॥ల వరకు**

సంప్రదించవలసిన చిరునామా:
**కస్తూర్బా గాంధీ జాతీయ స్మారక సంస్థ**
సీతానగరం పోస్టు, వయా రాజమండ్రి
తూ॥గో॥ జిల్లా, పిన్‌కోడ్ 533 287. ఎ.పి.
ఫోన్ నెంబర్స్ :
0883 - 458802 0883 - 458415